


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

బుధవారం /14 మే / 2025 /పేజీలు 03




## డోల్లారా గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ (భోరజ్), మేజర్ న్యూస్

భూ భారతి రెవెన్యు సదస్సులో భాగంగా డొల్లారా గ్రామాన్ని సందర్శించి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి వచ్చిన 17 దరఖాస్తులను దరఖాస్తులను పరిశీలించారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూ భారతి చట్టం కింద రైతులు, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపిన మీదట, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ రెవెన్యూ బృందాలను ఆదేశించారు. భూ భారతి పైలెట్ ప్రాతిపాదికన అదిలాబాద్ జిల్లా లోని భోరజ్ మండలంలోని 28 గ్రామాల్లో ఈ నెల 16 వ తేదీ వరకు నిర్వహిస్తున్న రైతు సదస్సుల సందర్భంగా వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాల్సి ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా బోరజ్ మండలం లోని డొల్లారా గ్రామాన్ని సందర్శించి వచ్చిన దరఖాస్తులను దరఖాస్తు దారులతో మాట్లాడుతూ సమస్యల తీరుపై అడిగి తెలుసుకొని , పరిశీలించి రెవెన్యు అధికారులకు పలు సూచనలు చేశారు.ముందుగా డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులో వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని, అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా విచారణ జరపాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగిందనీ, ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా, విచారణ ప్రక్రియను పూర్తి నిబద్ధత, నిజాయితీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వేణుగోపాల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



### మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా

## విద్యార్థులను సిద్ధం చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలని, ఉపాధ్యాయులతోనే సమాజ మార్పు సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండలం తీగల్పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్యతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తమమైన, ఆదర్శనీయమైన సమాజ స్థాపనలో విద్యార్థులను సిద్ధం చేయవలసిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. విద్యార్థి సంపూర్ణ మూర్తిమత్వ సాధన కేవలం ఉపాధ్యాయులతోనే జరుగుతుందని, మంచి



ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులను తయారు చేయగలుగుతారని, సామర్థ్యాల పెంపుకై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని, తాను నేర్చుకుంటూ విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులలో గుణాత్మకమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు నూతనమైన విషయాలను తెలియజేస్తాయని, ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తున్న అంశాలను ఆకళింపు చేసుకొని పాఠశాల స్థాయికి తీసుకువెళ్ళి విద్యార్థులలో ఆశించిన మార్పుల సాధన లక్ష్యంగా పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సమన్వయకర్తలు చౌదరి, సత్యనారాయణమూర్తి, కోర్స్ డైరెక్టర్ జి.రామన్న, రిసోర్స్ పర్సన్లు మహేష్, రాజేశ్వరి, రమేష్, రాజన్న, వివిధ మండలాలకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### జిల్లాలో టి.బి. ముక్త భారత్ అభియాన్

## పకడ్బంధీగా నిర్వహించాలి

### - జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్




**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**
దేశ వ్యాప్తంగా చేపట్టిన టి.బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, ఎం. ఎల్.హెచ్.పి., సూపర్వైజర్లు, టి.బి. నియంత్రణ అధికారులు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ. టి.బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో 19 నుండి ప్రారంభించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం 100 రోజుల పాటు కొనసాగుతుందనితెలిపారు. టి.బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తొందరగా వ్యాధిని గుర్తించడం, సరైన చికిత్స అందించడం, ప్రజలలో మధుమేహం, హెచ్.ఐ.వి., క్యాన్సర్, గుండె, కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి పరీక్షలు చేయించడం జరుగుతుందని, జిల్లాలోని 100 శాతం ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ( మిగితా...2లో )

## జిల్లా కేంద్రంలో టీ ఫైబర్ పై సమీక్ష సమావేశం

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్యక్రమంలో భాగంగా టీ ఫైబర్ కార్యక్రమం పై కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కేబుల్ ఆపరేటర్లతో మంగళవారం రోజున టీ ఫైబర్ డి ఎం వెంకటేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక కేబుల్ ఆపరేటర్లతో భాగస్వామ్యమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి ఇంటర్నెట్ అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ఉన్నట్లు తెలిపారు. దీనికి



జిల్లాలోని కేబుల్ ఆపరేటర్లు టీ ఫైబర్ పొందుపరిచిన వెబ్సైట్ లో తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ సమావేశానికి జిల్లాలోని తిర్యాని, రెబ్బన, బెజ్జూర్, కాగజ్నగర్, సిర్పూర్ టి, లింగాపూర్, కెరమెరి, జై నూర్, సిర్పూర్ యు, వాంకిడి, ఆసిఫాబాద్ మండలాల నుంచి కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

### జిల్లా పౌరసంబంధాల అధికారిగా

## యం. కృష్ణమూర్తి బాధ్యతల స్వీకరణ

**మంచిర్యాల, మే 14, సూర్య మేజర్ న్యూస్:**
జిల్లా పౌరసంబంధాల అధికారిగా యం. కృష్ణమూర్తి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ లను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ప్రస్తుతం ఓ.డి.పై జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పని చేస్తుండగా పూర్తి అదనపు బాధ్యతలతో ఇక్కడకు వచ్చారు.



### జొన్నల కోనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా

## తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**బేల, మే 13, సూర్య మేజర్ న్యూస్ :**
బేల సబ్ మార్కెట్ యార్డ్ లోని జొన్నల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్శి షా ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.జొన్నలకొనుగోలు ప్రక్రియ ఈ నెల చివరి నాటికి , జూన్ మొదటి



వారంలో తప్పనిసరిగా పూర్తి చేయాలనీ అన్నారు.హమాలీల కొరత, లారీల కొరత, , తదితర సమస్యల పై ఆరా తీసి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లాలో 16 కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంకా అదనంగా రెండు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.హమాలి చార్జెస్, స్టిచింగ్ చార్జెస్ నిబంధనల ప్రకారం తీసుకోవాలని, అధికంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వేరే రాష్ట్రం నుండి మన జిల్లాకు జొన్నలు రాకూడదని మన జిల్లా రైతుల జొన్నలు మాత్రమే కొనుగోలు చేయాలన్నారు.దళారులు ఎవరైనా వేరే రాష్ట్రం నుండి జొన్నలు తీసుకునివస్తే వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,డి సి ఓ మోహన్ నాయక్, సంభందిత అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కాగజ్నగర్ ,మే 13, సూర్య మేజర్ న్యూస్:**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాలమండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు



కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ వరి కోనుగోలు కేంద్రాల వద్దనే రైతులు ధాన్యాన్ని అమ్మాలని, తద్వారా మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడిఈ మనోహర్, సింగిల్ విండో చైర్మన్ మాంతయ్య, ఎంపీడీఓ రమేష్, భాజపా జిల్లా కౌన్సిల్ మెంబర్ రాజేందర్ గౌడ్, భాజపా మండల అధ్యక్షులు కుంచాల విజయ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మారుతి, ఏవో ప్రేమలత, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, మాజీ ఎంపిటిసి మోతిరామ్, కవిరాజ్, తిరుపతి, తిరుపతి రావు, తిరుపతి గౌడ్, మధుకర్, బాబురావు, భూమయ్య, వెంకటేష్ ఏఈఓలు, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

## గుడుంబ స్థావరాలపై దాడి

**కడెం,మే13, సూర్య మేజర్ న్యూస్ :**
నిర్మల్ జిల్లా కడెం మండలం అల్లంపల్లి పంచాయతీ పరిధిలోని చింతగూడ గ్రామంలో గల గుడుంబా స్థావరాలపై జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారీకి పాల్పడుతున్న అజ్మీరా దశరథ్ అనే వ్యక్తి ఇంట్లో 5 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన 200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిషేధిత గుడుంబా తయారు చేసిన విక్రయాలు చేపట్టిన కఠిన చర్యలు తప్పవని అన్నారు.ఈ తనిఖీల్లో పోలీసులు దన్ రాజ్, శ్రీను, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మంజూరైన బీమా చెక్కులు అందజేత

**సారంగాపూర్,ఏప్రిల్ 14, సూర్య మేజర్ న్యూస్**
ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన ద్వారా మండలం లోని ధని గ్రామానికి చెందిన మర్రి నర్సవ్వ,జామ్ గ్రామానికి చెందిన సుంకరి లక్ష్మి,లకు మంజూరైన చెక్కులను మంగళవారం రోజు నామిని లకు అందజేసినట్లు సారంగాపూర్ ఎస్బిఐ మేనేజర్ దేశ్ పాండే ప్రశాంత్ తెలిపారు.అనారోగ్య కారణాలతో ధని గ్రామానికి చెందిన మర్రి నర్సవ్వ,జామ్ గ్రామానికి చెందిన సుంకరి లక్ష్మిలు మరణించడంతో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ద్వారా 2 లక్షల రూపాయల చెక్కు మంజూరు అయ్యిందని మంజూరైన చెక్కులను నామినీలైన మర్రి భూమన్న, సుంకరి రాజు లకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సారంగాపూర్ బ్రాంచ్ నందు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఆపత్కాలంలో ప్రమాద బీమా కుటుంబం కు అండగా నిలుస్తాయని ప్రతి ఒక్కరు బీమా చేయించుకొని ధీమా గా ఉండాలని ఆయన కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

**భైంసా రూరల్,మే 13,సూర్యమేజర్ న్యూస్**
ముథోల్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన 48మంది లబ్దిదారులకు15లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్ట కాలంలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి తోడ్పాటును అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు సిరం సుష్మరెడ్డి, నాయకులు,ఎస్.గంగాప్రసాద్,సాయినాథ్,ఆయా గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.



### అడవి బిడ్డల ఆరాధ్య దైవం

# కొమురం భీం

### - మంత్రి సీతక్క

**చింతలమానేపల్లి, సూర్య మేజర్ న్యూస్**
మండలం డబ్బా గ్రామంలో ఎక్స్ రోడ్డు వద్ద కొమురం భీం విగ్రహాన్ని ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే డా పాల్వాయి హరీశ్ బాబు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే, ఆదివాసీ నాయకులతో కలిసి జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క ఆవిష్కరించారు. సోమవారం డబ్బా గ్రామంలో ఎక్స్ రోడ్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సిర్పూర్ నియోజక వర్గంలో ఆదివాసిలు ఆదివాసీ సంఘాల నాయకులు, అయా గ్రామాల మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బారి సంఖ్యలో తరలి వచ్చారు. అనంతరం డబ్బా గ్రామంలో ఎక్స్ రోడ్ సమీపంలో ఏర్పాటు చేసిన



బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడారు.

అడవి బిడ్డల ఆరాధ్య దైవం జల్ జంగల్ జమీన్ అని పోరాటం చేసిన పోరాట యోధుడు కొమురం భీం విగ్రహ ఆవిష్కరణ కొరకు ముఖ్య అతిథిగా తమను పిలువడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి ఊరిలో మహనీయుల విగ్రహాలు ఉండాలని స్ఫూర్తి దాతల విగ్రహాలు ఉండాలని మన సమాజం కోసం పోరాడిన మహనీయుల విగ్రహాలు చూస్తే భవిష్యత్తులో స్ఫూర్తి దాయకంగా ఉంటదని అన్నారు. కొమురం భీం అంటే జల్ జంగల్ జమీన్ హాత్మ గౌరమని ఆనాడు నైజాం తో పోరాటం చేసి అనారుడైనటువంటి ఆదివాసీ పోరాట యోధుడు గోండు బిడ్డ కొమురం భీం అని అన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ఆదివాసుల పోడు భూములకు తప్పకుండా రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, కాగజ్ నగర్ డిఎస్పీ ఆధ్వర్యంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మంత్రి సీతక్క వెంట ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, జిల్లా కలెక్టర్ వేంకటేశ్ దొత్రే, అడీషనల్ కలెక్టర్ కాగజ్నగర్ సబ్ కలెక్టర్, డీఎఫ్ఓ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సిబిల్ పరిశీలన

## త్వరగా పూర్తి చేయాలి

### - షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈ.డి. దుర్గాప్రసాద్

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్:**
అర్హులైన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అందిన దరఖాస్తుల సంబంధిత అభ్యర్థుల సిబిల్ స్కోర్ పరిశీలన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జన్నారం, లక్షెట్టిపేట, దండేపల్లి మండలాలకు సంబంధించి బ్యాంక్ మేనేజర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల అధికారులకు ఏర్పాటు చేసిన సంయుక్త మండల బ్యాంకర్ల




సమావేశానికి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి జనార్ధన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ.డి. మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సంబంధిత సిబిల్ స్కోర్ పరిశీలన ప్రక్రియ 2 రోజులలో పూర్తి చేసి సంబంధిత మండలాలు, మున్సిపాలిటీలకు వివరాలు అందించాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థకు సంబంధించి 14 వేల 626, షెడ్యూల్డ్ తెగల సహకార సంస్థకు సంబంధించి 3 వేల 449, వెనుకబడిన తరగతుల సహకార సంస్థకు సంబంధించి 20 వేల 114, ఈ.బి.సి.కి సంబంధించి 504, ముస్లిం మైనార్టీ కార్పొరేషన్కు సంబంధించి 1 వేయి 498, క్రైస్తవ మైనార్టీకి సంబంధించి 57 జిల్లాలో అన్ని కలుపుకొని 40 వేల 270 దరఖాస్తులను సిబిల్ పరిశీలన కొరకు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ దరఖాస్తులను ఈ నెల 15వ తేదీ లోగా పరిశీలించి సంబంధిత మండల, మున్సిపల్ అధికారులకు అందించాలని తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన కమిటీలు అభ్యర్థులను పారదర్శకంగా ఎంపిక చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అవినాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బాధితులను అన్ని రకాలుగా ఆదుకోవాలని

## డి ఎఫ్ ఓ కు వినతి.: కోట శ్రీనివాస్

**కాగజ్నగర్ ,మే 13, సూర్య మేజర్ న్యూస్:**
అడవి పంది దాడిలో గాయపడిన ఆదివాసిలకు మెరుగైన వైద్యం అందించాలి, కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలనీ జిల్లా అటవిశాఖాధికారికి వినతి. కోట శ్రీనివాస్ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న కౌటగూడా గ్రామంలో గత నెల 28వ తేదీన గ్రామంలోకి చొరబడిన అడవి పంది కుమురం రాజుబాయి, కుమురం.రవి, కుమురం ప్రేమలత ల పైన దాడి చేసి గాయపరిచింది. ఈ విషయమై గ్రామస్తులు, కుటుంబ సభ్యులతో కలిసి ఈరోజు జిల్లా ఫారెస్ట్ అధికారి ( డి ఎఫ్ ఓ) నీరజ్ కుమార్ టిబ్రేవాల్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న రెవెన్యూ గ్రామపంచాయతీ లోకి అడవి పంది చొరబడి దాడి చేసి 12 రోజులు గడిచిందని ,ఈ ముగ్గురు కూడా నిరుపేద ఆదివాసులని వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం పొందుతున్నప్పటికీ కనీసం గ్రామం నుంచి ఆసుపత్రికి రావడానికి వారి వద్ద ఆటో చార్జీలకు సైతం డబ్బులు లేని కుటుంబాలని కావున ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం కూడా అందించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా డి ఎఫ్ ఓ. నీరజ్ కుమార్ టిబ్రేవాల్ మాట్లాడుతూ ఆ కుటుంబాలకి చట్ట ప్రకారం రావలసిన బెనిఫిట్స్ అందిస్తామని, దీనిపైన విచారణ చేయాలనీ ఫారెస్ట్ రేంజ్ అధికారి నీ ఆదేశించారు. వెంటనే ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లు రాజేష్, ప్రభాకర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితులతో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గెడెంటికానంద్, గోడిసెల కార్తీక్, కుటుంబ సభ్యులు కుమురం మోతీరాం, కుమురం శివప్రసాద్, కుమురం వెంకటేష్, గ్రామస్తులు విజయ, శ్రీకాంత్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## మూడవ యూనిట్ తో స్థానిక యువతకు ఉపాధి

**జైపూర్ మే 13 సూర్య మేజర్ న్యూస్**
జైపూర్ మండల కేంద్రంలోని ఎస్ టి పి పి లో నూతనంగా నిర్మిస్తున్న మూడవ యూనిట్ వలన 5000 మంది స్థానిక యువకులకు ఉపాధి అవకాశాలు కలుగనున్నాయని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి వెల్లడించినట్లు స్థానిక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు.అదేవిధంగా పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ ఎస్టీపిపిలో పర్యావరణ పరిరక్షణ చర్యలు పాటిస్తూ, పరిసర ప్రాంత గ్రామాల ప్రజల కోసం మెగా హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ రాసి పంపిన లెటర్ ను ప్లాంట్ యజమాన్యానికి మంగళవారం అందించామని తెలిపి ఆయన మాట్లాడారు. దివంగత నేత మాజీ మంత్రి వర్యులు కాక వెంకటస్వామి కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ఇక్కడున్న యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి జైపూర్ పవర్ ప్లాంట్ ను స్థానిక నియోజకవర్గానికి తెప్పించారన్నారు.కాకా కుటుంబం చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తారని కొనియాడారు.

# మజ్జిగ పంపిణీ.

**కాగజ్నగర్ ,మే 13, సూర్య మేజర్ న్యూస్:**
కాగజ్ నగర్ లోని రైల్వే ప్యాసింజర్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం.సిర్పూర్ కాగజ్ నగర్ రైల్వే ప్యాసింజర్ సర్వీస్ కమిటీ తరపున, రైల్వే ప్యాసింజర్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో సిర్పూర్ కాగజ్ నగర్ రైల్వే స్టేషన్లో మజ్జిగ పంపిణీ చేయబడింది, దీనిలో శ్రీమతి. కమలా దేవి బలదేవ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రధాన వాలంటీర్.శ్రీమతి లతా జోషి లీలా పండిట్ మజ్జిగ తయారీలో ప్రత్యేక కృషి చేశారు.ఈ కార్యక్రమంలో రైల్వే విభాగానికి చెందిన సిసిఐ కైలాష్ సర్ మరియు రైల్వే ప్యాసింజర్ సర్వీస్ కమిటీ చైర్మన్ ప్రయాగ్ తివారీ, కోశాధికారి పురుషోత్తం ఝూవర్, పిఆర్ఓ పవన్ బల్దేవా మరియు అశోక్ లోయా, నంద్ కిషోర్ జోషి, కిషన్ లహోటి పాల్గొన్నారు.